నేటి ప్రజావాణి

ప్రతిక్షణం ప్రజాహితం

తెలుగు దిన పత్రిక


నీ కోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు,
అదే జనం కోసం జీవిస్తే
జన హృదయంలో
నిలిచిపోతావు.
-డా.బి.ఆర్.అంబేడ్కర్




హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 154 | పేజీలు : 4 | ఎడిటర్ : కొమ్ము కార్తీక్ | శనివారం,జూన్14,2025 2025 | వెల : 4/-




## విజయ్ భాయ్ ఇక లేరంటే

# నమ్మలేకపోతున్నాం

**రూపానీ కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ**

- అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ దుర్మరణం
- “విజయ్‌భాయ్ ఇక లేరనే వార్తను జీర్ణించుకోలేకపోతున్నాను” అంటూ ప్రధాని ఆవేదన
- రూపానీతో తనకున్న ఏళ్లనాటి స్నేహాన్ని, కలిసి పనిచేసిన రోజులను గుర్తుచేసుకున్న మోదీ
- నిరాడంబరుడు, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడిన నేతగా రూపానీకి నివాళి
- ప్రమాదంలో ప్రాణాలతో బయటపడ్డ ఏకైక వ్యక్తిని కూడా ఆసుపత్రిలో పరామర్శించిన ప్రధాని

జూన్13,( గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత విజయ్ రూపానీ అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విజయ్ రూపానీ కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా రూపానీతో తనకున్న దశాబ్దాల అనుబంధాన్ని, పార్టీ సిద్ధాంతాల పట్ల ఆయనకున్న నిబద్ధతను మోదీ గుర్తుచేసుకున్నారు.“విజయ్‌భాయ్ రూపానీ కుటుంబాన్ని కలిసి నా సంతాపం తెలియజేశాను. విజయ్‌భాయ్ ఇక లేరనే వార్తను నేను అంగీకరించలేకపోతున్నాను.
ఆయనతో నాకు సంవత్సరాల తరబడి అనుబంధం

## కేటీఆర్‌కు మళ్ళీ

# ఏసీబీ నోటీసులు



**- ఈ నెల 16న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని ఆదేశం**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఫార్ములా-ఈ రేసు నిర్వహణ కేసులో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16వ తేదీ (సోమవారం) ఉదయం 10 గంటలకు తమ ఎదుట విచారణకు హాజరుకావాల్సిందిగా శుక్రవారం జారీ చేసిన నోటీసుల్లో ఏసీబీ అధికారులు పేర్కొన్నారు.గతంలో మే నెల 28న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. అయితే, ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉండటంతో విచారణకు హాజరుకాలేకపోయారు. తన విదేశీ పర్యటన ముగిసిన అనంతరం విచారణకు అందుబాటులో ఉంటానని ఆయన ఏసీబీకి సమాచారం అందించారు.

- గత నెలలో అమెరికా పర్యటన కారణంగా విచారణకు హాజరుకాని కేటీఆర్
- రూ.55 కోట్ల నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు
- కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా అర్వింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డి
- జనవరి తర్వాత కేటీఆర్‌ను రెండోసారి ప్రశ్నించనున్న ఏసీబీ

## మృత్యుంజయుడు రమేశ్ ను ప్రత్యేకంగా కలిసిన మోదీ



- అహ్మదాబాద్ విమాన ప్రమాదస్థలిని పరిశీలించిన మోదీ
- పీఎం వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమేశ్ ను పరామర్శించిన ప్రధాని


## బెంగళూరులో ఏపీఎస్ ఆర్టీసీ

# బస్సుకు ప్రమాదం..

- బెంగళూరు రూరల్ జిల్లాలో ఏపీ ఆర్టీసీ బస్సు, లారీ ఢీ
- నలుగురి మృతి, మరో 16 మందికి తీవ్ర గాయాలు




- మృతులంతా ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా వాసులు
- డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసుల అనుమానం
- గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరం



## ఇరాన్‌పై ఇజ్రాయెల్

# మెరుపు దాడులు..

- ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఇవాళ తెల్లవారుజామున ముందస్తు వైమానిక దాడులు
- టెహ్రాన్ నగరంలో భారీ పేలుళ్లు, దట్టమైన పొగలు
- అణు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ సైన్యం దాడులు
- ఇజ్రాయెల్‌లో ప్రత్యేక అత్యవసర పరిస్థితి విధింపు
- ఇరాన్ ప్రతీకార దాడుల భయంతో ఇజ్రాయెల్ అప్రమత్తం

మధ్యప్రాచ్యంలో ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఈరోజు తెల్లవారుజామున ముందస్తు వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుళ్లు సంభవించాయని వార్తలు వస్తున్నాయి. రాన్ అణు కార్యక్రమాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయని తెలుస్తోంది. ఈ పరిణామం ప్రాంతీయంగా తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది.

## తెలంగాణ అంతటా విస్తరించిన

# నైరుతి రుతుపవనాలు

- రాష్ట్రంలో రాబోయే ఐదు రోజులు వర్ష సూచన
- దక్షిణ, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
- గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు
- నేడు పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడొచ్చని అంచనా
- హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో వర్షం, రోడ్లు జలమయం




## మాజీ సీఎం కేసీఆర్ కు అస్వస్థత

- మాజీ సీఎం కేసీఆర్‌కు ఏఐజీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు
- గచ్చిబౌలిలోని ఆసుపత్రికి వెళ్లిన బీఆర్ఎస్ అధినేత
- డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పరీక్షలు



## సీఎం రేవంత్ రెడ్డి పిటిషన్‌పై

# హైకోర్టులో విచారణ



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధించిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ
- వివాదాస్పద భూమిలో ఉన్న సొసైటీ గదిని జేసీబీతో కూల్చివేశారని ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు

## దక్షిణాది విశ్వవిద్యాలయాల్లో

# హెచ్‌సీయూ నెంబర్ వన్‌ఖే



- దేశంలో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) అగ్రస్థానం
- వివిధ అంశాల ఆధారంగా ఐఐఆర్ఎఫ్ ర్యాంకుల వెల్లడి
- గతేడాది కూడా హెచ్‌సీయూ టాప్ 10లోనే

## కాంగ్రెస్ అందాల పోటీలతో


# పరువు తీసింది

- ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని తీవ్ర ఆరోపణ
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ చర్యలని విమర్శ
- దర్యాప్తు సంస్థలను సీఎం రేవంత్ రెడ్డి దుర్వినియోగం చేస్తున్నారని వ్యాఖ్య



# పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రహమత్ హుస్సేన్ మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలి





**- తొలిసారిగా జిల్లాకు వచ్చిన రహమత్ హుస్సేన్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

కరీంనగర్,జూన్ 13ఇటీవల టిపిసిసి ప్రకటించిన కార్యవర్గంలో పీసీసీ జనరల్ సెక్రెటరీగా నియమితులైన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పీసీసీ సెక్రెటరీ రహమత్ హుస్సేన్ జిల్లాలో తొలిసారి పర్యటన సందర్భంగా జిల్లాకు చెందిన పార్టి శ్రేణులు ఘనస్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూల జైపాల్, చింతల కిషన్,డిండిగల మధుతో పాటు జొన్నాల రమేష్ లు టీ.పీ.సీ.సీ జనరల్ సెక్రేటరీ రహమత్ హుస్సేన్ ను స్థానిక ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలసి పూల బొకెలు,శాలువాలతో సన్మానించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మంత్రులు పొన్నం, దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో టీ.పీ.సీ.సీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ టీ.పీసీసీ జనరల్ సెక్రేటరీగా రహమత్ హుస్సేన్ కు అవకాశం ఇవ్వటం సంతోషకరమన్నారు. రాబోయే కాలంలో రహమత్ హుస్సేన్ మరిన్ని పదవులు అధిరోహించాలని వారు కోరారు.

# మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం





**- రహమత్ హుస్సేన్ టి.పి.సి.సి, ప్రధాన కార్యదర్శి**

కరీంనగర్, జూన్ 13టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శిగా నియామకమై తొలిసారిగా కరీంనగర్ కు వచ్చిన రహమత్ హుస్సేన్ కు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రహమత్ హుస్సేన్ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాల నుండి కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్న నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్,టిపిసిసి అధ్యక్షులు శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత లేదని కొందరు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారని, బి.ఆర్.ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మైనారిటీలకు ఏం చేసిందని ప్రశ్నిస్తున్నానని, మైనార్టీ సమస్యలు మంత్రి పొన్నం ప్రభాకర్ కి, రాష్ట్ర కాంగ్రెస్ రథసారథి బొమ్మ మహేష్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఏం. డి.తాజ్,ములకల ప్రవీణ్, సలీముద్దీన్,దిండిగాల మధు, వంగల విద్యాసాగర్, చింతల కిషన్, మూల జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# టి.పి.సీ.సీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్ ను సన్మానించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వంగళ విద్యసాగర్

కరీంనగర్, జూన్ 13 టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శిగా నియామకమై తొలిసారిగా కరీంనగర్ కు వచ్చిన రహమత్ హుస్సేన్ కు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి సన్మానించడం జరిగింది.స్థానిక ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు,31 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగల విద్యాసాగర్ పీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకె,శాలువాతో సన్మానించారు.



# టి.పి.సీ.సీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్ ను సన్మానించిన డీసీసీ కార్యాలయ పి.ఆర్.ఓ నాత శ్రీనివాస్

కరీంనగర్, జూన్ 13 టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శిగా నియామకమై తొలిసారిగా కరీంనగర్ కు వచ్చిన రహమత్ హుస్సేన్ కు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి సన్మానించడం జరిగింది.స్థానిక ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ కార్యాలయ పి.ఆర్.ఓ నాత శ్రీనివాస్ టీ.పీ. సీ.సీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకె,శాలువాతో సన్మానించారు.



# చర్లపల్లి నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా...



**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ఉప్పల్ జూన్ 13, నేటి ప్రజావాణి చర్లపల్లి డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కుషాయిగూడ, వి.ఎన్. రెడ్డి నగర్, తర్వాత సాయి కృష్ణ ఎంక్లేవ్ , శివ సాయి నగర్, న్యూ వాసవి శివ నగర్, వైష్ణవి ఎంక్లెవ్ , సోనియా గాంధీ నగర్, డిసి కాలనీ, చర్లపల్లి లో బి.ఎన్. రెడ్డి నగర్, లో మంజూరు చేయించిన పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను పరిశీలించడానికి కాలనీల సమస్య పరిష్కారానికి అధికారులతో కలిసి పర్యటించారుఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వాటర్ వర్క్స్ , (జి.హెచ్.ఎం.సి) పరిధిలోని అన్ని పనులను ఎమ్మెల్యే దగ్గర వుండి పరిశీలించారు.పార్టీలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు.అనంతరం ఎమ్మెల్యే కుషాయిగూడ లోని బస్తి దవాఖాన నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయానికి రావాలని ఆదేశించారు.అంగడివాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడి నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారుపిల్లలకు మంచి ఆహారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో (జి.హెచ్. ఎం.సి.)అధికారులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ కాలనీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన ఠాను నాయక్ చిత్ర బృందం...

హైదరాబాద్ జూన్ 13, నేటి ప్రజావాణి హైద్రాబాద్ లోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బంజారా గిరిజనుల జీవనం పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ,ప్రొఫెసర్ కోదండరామ్,బంజారా గిరిజనుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు,సింగర్ రైటర్ ప్రేమ్ చందు,బంజారా గిరిజన రాష్ట్ర మహిళా నాయకురాలు సంధ్య.ఈ సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసిన ఠాను నాయక్ చిత్ర బృందం. ఈ కార్యక్రమంలో ఠాను నాయక్ చిత్ర దర్శకుడు మహ్మద్ ఖాసీం,చిత్ర బృందం మౌనిక,రాజేష్,శ్రీనాథ్,దశరథ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన నాగైలేశ్వర్‌కు ఘన సన్మానం

కరీంనగర్, జూన్ 13 కరీంనగర్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిగా పని చేస్తున్న యం. నాగైలేశ్వర్ ఇటీవల డిప్యూటీ డైరెక్టర్ పదవికి పదోన్నతి పొందిన సందర్భంగా, కరీంనగర్ జిల్లా జే.ఏ.సీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి సంగెం లక్ష్మణరావు ఆయనను వారి కార్యాలయంలో కలిసి శాలువ కప్పి, పుష్పగుచ్ఛము అందించి శుభాకాంక్షలు తెలిపారు.నాగైలేశ్వర్ కి పదోన్నతి లభించిన సందర్భంగా ఆయన మరింత ఉన్నత పదవులలోకి ఎదగాలని పాల్గొన్న సభ్యులందరూ ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మడిపల్లి కాళీచరణ్, టీఎన్జీవో సంఘం కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, నాలుగవ తరగతి ఉద్యోగుల అధ్యక్ష,కార్యదర్శులు రామస్వామి,సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు విజయపాల్ రెడ్డి, తిరుపతి నాయక్, జిల్లా నాయకులు సభిత, సుద్దాల రాజయ్య, రాజేశ్వర్ రావు, వసతి గృహ అధికారుల సంఘం అధ్యక్షులు బోనాల రవి, సత్యం, శైలజ, వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలోని స్థలం కబ్జా

మేడ్చల్ జిల్లా బోడుప్పల్ జూన్ 13, నేటి ప్రజావాణి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ లోనీ అంబేద్కర్ నగర్ చౌరస్తా లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం చేసి ఎన్నో సంవత్సరాలు గడిచాయి ,ఎన్నో పండుగలు, పూజలు చేసిన ఈ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఇప్పుడు కొంతమంది రాజకీయ నాయకులు గుడి స్థలాన్ని కబ్జా చేసి బోగస్ పత్రాలు సృష్టించి సర్వేనెంబర్ 262లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని అమ్మేసినారు అని సమాచారం..దీనికి స్పందించిన అధికారులు, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల పెద్దలు ఈ స్థలాన్ని కాపాడి శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు కొరుతున్నారు.



# గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ దిమ్మెలు నిర్మించాలి







**- జెండా పండుగ చేయాలి**
**- జిల్లా ఇన్చార్జ్ ఎమ్మార్పీఎస్ నాయకులు మచ్చ ఏడుకొండలు మాదిగ**

నేటి ప్రజావాణి జూన్ 13 చంద్రుగొండబీ జూన్ 13న పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో ఈరోజు ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి అన్ని విభాగాలతో ముఖ్య కార్యకర్తల జరిగింది, సమావేశానికి కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఇంచార్జ్ మచ్చ ఏడుకొండలు, మాదిగ మాట్లాడుతూ జులై ఐదో తారీకు వరకు మండలంలో ప్రతి గ్రామం లో జండా దిమ్మెలు నిర్మించి ప్రతి గ్రామంలో జెండా పండుగ ఘనంగా నిర్వహించాలని చెప్పారు మండలంలో ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పర్యటిస్తానని అన్ని గ్రామా లు తిరుగుతానని చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చాపల మడుగు వెంకటేశ్వర్లు, చాపల మడుగురామరాజు, కొండ్రువెంకటేశ్వర్లు, డి గోపాల్రావు, కాకాటి నరేష్, కుక్క ముడి వీరబాబు, చిట్టిబాబు ,హరికృష్ణ ,కొండ్రు చిన్న వెంకటేశ్వర్లు, కాంపాటి పుల్లయ్య, శేషగిరి, కొండ్రు వినోద్, నారపోవు రాంబాబు, మొదలగు వారు పాల్గొన్నారు

# సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డిని పరామర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కరీంనగర్, జూన్ 13 సిపిఐ సీనియర్ నాయకురాలు, రేకొండ మాజీ ఎంపీటీసీ చాడ శోభ గురువారం మృతి చెందడంతో శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి తో కలిసి రేకొండ గ్రామానికి వచ్చి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు,సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.శోభ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ మానవ జీవితంలో జనన,మరణాలు సహజమైనప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేవారు కొందరే ఉంటారు అలాంటి వారిలో చాడ శోభ ఒకరని,రేకొండ గ్రామ ఎంపీటీసీగా పనిచేసి, ప్రజల మన్ననలు పొందారని, ఆమె భర్త ప్రభాకర్ రెడ్డి కూడా ఎంపీపీగా మండల అభివృద్ధి కోసం, పార్టీ బలోపేతం కోసం పనిచేశారని ఆయన అడుగుజాడల్లో నడిచి ప్రజలకు,పార్టీకి సేవలందించి అందరి మనసులో చెరగని ముద్ర వేసుకున్న శోభ అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత బాధాకరమని, శోభ, ప్రభాకర్ రెడ్డిల ఆశయాలను కొనసాగించడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని సాంబశివరావు పిలుపునిచ్చారు.వారి కుటుంబంలో పెద్ద కుమారుడైన శ్రీధర్ రెడ్డి కూడా పార్టీలో జిల్లా కౌన్సిల్ సభ్యులుగా, సింగిల్ విండో డైరెక్టర్ గా పార్టీ కోసం, ప్రజల కోసం పని చేయడం



అభినందనీయమని,ఇలాంటి కుటుంబంలో శోభ మృతి అత్యంత బాధాకరమని,ఆమె మృతి పట్ల పార్టీ రాష్ట్ర సమితి వైపు నుండి తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు, వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండదండగా ఉంటుందని సాంబశివరావు తెలిపారు. పరామర్శించిన వారిలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి,జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ పొనగంటి కేదారి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, గూడెం లక్ష్మీ,జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్,బూడిద సదాశివ,కాంతాల శ్రీనివాస్ రెడ్డి, తేరాల సత్యనారాయణ, కసిరెడ్డి మణికంఠ రెడ్డి,పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు,నాయకులు మండల కొమురయ్య,నీల వెంకన్న, మొగిలి ఓదెలు, విలాసాగరం అంజయ్య, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# టీడీపీ అధ్యక్షునిగా భీమిరెడ్డి ఎన్నిక



వేంసూరు, జూన్13,నేటి ప్రజావాణి న్యూస్: ఖమ్మం జిల్లా వేంసూరు మండల టీడీపీ పార్టీ మండల అధ్యక్షులుగా మండల పరిధిలోని మర్లపాడు గ్రామానికి చెందిన భీమిరెడ్డి మురళీధర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.భీమిరెడ్డి ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పట్టిన పసుపు జెండాను వదలకుండా,కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలుగుదేశం బలోపేతానికి శ్రమించారు.తెలుగు యువత మండల కార్యదర్శిగా ఎక్కువ కాలం పని చేశారు.మురళీధర్ రెడ్డి పార్టీ కోసం అంకిత భావంతో పని చేస్తున్న విషయాన్ని తెలంగాణ తెలుగుదేశం కమిటి గమనించి మండల టీడీపీ అధ్యక్షునిగా నియమించడంపై పలువురు తెలుగుదేశం అభిమానులు,మిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.భీమిరెడ్డి మురళీధర్ రెడ్డి పార్టీలో ఇంకా ఉన్నత స్థాయికి వెళ్ళాలని పలువురు ఆకాంక్షించారు. శుక్రవారం వేంసూరు లో మిత్రులు భీమిరెడ్డి కు మితాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో: ఆంజనేయులు,రామారావు, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట!



వేంసూరు,జూన్13,నేటి ప్రజావాణి న్యూస్: శుక్రవారం ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని బీరాపల్లి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట – అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని సూపర్ వైజర్ భవాని ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రత్యేక ఆహ్వానితులుగా ఇంచార్జ్ సిడిపిఓ మెహ్రూనీసా బేగం పాల్గొన్నారు.ఐదేళ్ల లోపు బాల బాలికలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని ప్రభుత్వం అందించే రాయితీలు పొందవచ్చని లబ్ధిదారులకు,ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో: టీచర్ కళావతి తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు సతీమణి ను పరామర్శించిన సీపీఐ నేతలు



వేంసూరు,జూన్13, నేటి ప్రజావాణి న్యూస్: సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు మల్లూరు చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరి గత నెల 11 న ప్రమాదవశాత్తూ కిందపడగా ఆమె ఎడమ కాలుకు ఫ్యాక్చర్ అయిన విషయం పాఠకులకు విదితమే వేంకటేశ్వరీ కు గత నెల 19 న ఖమ్మం నగరంలో శివ ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో సర్జరీ చేసి ప్లేట్స్ (స్ప్రింగ్స్ రాడ్స్ అమర్చిన విషయమే విదితమే.అట్టి విషయాన్ని తెలుసుకున్న సీపీఐ అనుబంధ ఏ.ఐ.టి.యు.సి రాష్ట్ర కమిటి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, సిపిఐ సత్తుపల్లి నియోజకవర్గ సమితి నేత తడికమళ్ళ యోబు, సిపిఐ వేంసూరు మండల కార్యదర్శి పిల్లి భాస్కర్ లు శుక్రవారం రాత్రి పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. వామపక్షాల ఐక్యతలో భాగంగా సిపిఐ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# అయ్యన్నపాలెం మండల ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం





**- ఓంకారంతో మొదలుపెట్టి అక్షరాభ్యాసం జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన**

చంద్రుగొండ నేటి ప్రజావాణి జూన్ 13చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం మండల ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభాష్యం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు కొత్త కొత్త ఆట వస్తువులను చేర్చి ఓంకారంతో మొదలుపెట్టి అక్షరాభ్యాసం నేర్పించినారు, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు రెండు జతల స్కూల్ యూనిఫామ్ పాఠ్య పుస్తకాలు నోట్స్ లు పుస్తకాలు మధ్యాహ్న భోజన సదుపాయం డిగ్రీ పొందిన ఉపాధ్యాయులతో విద్యాబోధన ప్రైవేట్ స్కూల్లో మరిపించడానికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకే పంపించండి ప్రభుత్వం ద్వారా అన్ని ఉపయోగాలు పొందండి అని తల్లిదండ్రులకు ఉపదేశించినారు ,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, సీఎంఓ ఎస్కే సైదులు, ఏఎంఓ ఏ నాగరాజశేఖర్, విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి మహంకాళి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి సీనియర్ ఉపాధ్యాయురాలు పార్వతి, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు జి సత్యవతి, అంగన్వాడి టీచర్లు వినోదా, విజయ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# టి.పి.సీ.సీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్ ను సన్మానించిన టిపిసిసి మాజి ఆర్గనైజింగ్ సెక్రేటరీ ముల్కల ప్రవీణ్



కరీంనగర్, జూన్ 13 టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శిగా నియామకమై తొలిసారిగా కరీంనగర్ కు వచ్చిన రహమత్ హుస్సేన్ కు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి సన్మానించడం జరిగింది.స్థానిక ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన కార్యక్రమంలో పీసీసీ మాజి ఆర్గనైజింగ్ సెక్రేటరీ ముల్కల ప్రవీణ్ టీ.పీ.సీ.సీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకె, శాలువాతో సన్మానించారు.

# సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పని చేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి...

**- హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు - తడికమళ్ళ యోబు!**



సత్తుపల్లి,ఆర్సీ,జూన్13,నేటి ప్రజావాణి న్యూస్:–సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న వాచ్మెన్ పేషంట్ కేర్ పారిశుద్ధ కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు అందించట్లేదని వారి సమస్యలని హాస్పటల్ సూపర్నెంట్ అయిన డాక్టర్ వెంకటేశ్వర కి వినతి పత్రం ద్వారా పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో హాస్పటల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు తడికమల్ల యోబు పాల్గొని మాట్లాడుతూ గత ఎన్నడూ లేని విధంగా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు ఐదు నెలల వేతనం ఇవ్వకపోతే వారు ఏం తిని పనిచేయాలని ప్రభుత్వాన్ని నిలదీశారు తక్షణమే ప్రభుత్వం ఆసుపత్రి కార్మికులకు పెండింగ్ వేతనాలను చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా యోబు ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది శ్రీనివాసరావు,యశోద. రమణ. లక్ష్మి. రమ్య. రవి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయ భవనము కొరకు విజ్ఞాపన



ఖమ్మం,జూన్,13, నేటి ప్రజావాణి న్యూస్:ఖమ్మంజిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జిల్లా ఆఫీసు నిర్మాణం కొరకు ప్రభుత్వపరంగా 2000 గజాల స్థలం కేటాయించవలసిందిగా ఖమ్మం నియోజకవర్గ శాసనసభ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి మెమోరాండం ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మంజిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు,తక్షణ మాజీ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు (సూరి), ప్రధాన కార్యదర్శులు వనమా కిరణ్ కుమార్, గోళ్ళ రాధాకృష్ణమూర్తి, వనమా విశ్వేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, కన్యకా పరమేశ్వరి దేవ్యాలయం అధ్యక్షులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, గుమ్మడవెల్లి శ్రీనివాసరావు, పాల్వాయి వెంకటేశ్వరరావు, చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు, పాల్వాయి సీతయ్య, కొప్పరపు బలరాం, పసుమర్తి లక్ష్మణరావు, వసుమర్తి రాంబాబు, చలవాది నగేష్, దోసపాటి శ్రీనివాసరావు, అనుమోలు శ్రీనివాసరావు, తల్లాడ రమేష్, కాల్వ గోపాల్, రాయపూడి రవికుమార్, రాయపూడి జయరాం, వీరవెల్లి రాజేష్, మృత్యుంజయరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, మైలవరపు శ్రీనివాసరావు, బూర్లె పుల్లారావు, విన్నమూరి వెంకట సుబ్బారావు, దోసపాటి చంద్రశేఖర్, రేగూరి శ్రావణ్ కుమార్, వెంపటి జగదీష్, మాడిశెట్టి మదన్మోహన్, బూర్లె లక్ష్మీనారాయణ తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# సామూహిక అక్షరాభ్యాసాలు!





**- అక్షరాలు దిద్దించిన ఇంచార్జీ సిడిపిఓ మెహ్రూనీసా బేగం!**

వేంసూరు, జూన్13, నేటి ప్రజావాణి న్యూస్: శుక్రవారం ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని బీరాపల్లి గ్రామంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ భవాని ఆధ్వర్యంలో 20 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు వేడుక నిర్వహించారు.చిన్నారులకు గ్రామానికి చెందిన చెవి వెంకటేశ్వరరావు పలకలు,బలపాలు విరాళంగా అందించారు.పాల్గొన్న సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఇంచార్జీ సిడిపిఓ మెహ్రూనీసా బేగం చిన్నారులకు అక్షరాలు దిద్దించారు.పోషకాహారాల ఎగ్జిబిషన్ ను చూసి మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో: టీచర్ చంద్రకళావతి,గ్రామస్థులు,ఆశా వర్కర్ స్వాతి,సెకండ్ ఏ.ఏన్.ఏం.మారేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



బూర్గంపహాడ్ జూన్ 13, నేటి ప్రజావాణి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని పినపాక పట్టి నగర్ పంచాయతీ కేంద్రంలో నందు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న భూభారతి చట్టం పై రైతులకు అవగాహనా నిమిత్తం రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలుపరుస్తుందని గత ప్రభుత్వం ధరణి పోర్టల్ పేరుతో ఎన్నో అవకతవకలు జరిగాయని, రైతులు చాలా నష్టపోయారని ఎందరో రైతులు ఇబ్బందులు పాలయ్యారని, ధరణి పోర్టల్ ని వినియోగించుకుని అనేక మంది అమాయకుల భూములు కబ్జాలకు గురి కావడం జరిగింది అని తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం స్థాపించిన తరువాత రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇలాంటి సమస్యలన్నీ వెలికి తీసి రైతులకు, అమాయక ప్రజలకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో భూభారతి అనే కొత్త చట్టాన్ని తీసుకొచ్చి రైతులే నేరుగా వారి సమస్యలను రెవిన్యూ అధికారులకు తెలియజేసేలా అలాగే అధికారులు కూడా వారి సమస్యను సర్వే చేసి వెంటనే పరిష్కరించే విధంగా ఆదేశించడం జరిగింద అని కావున ఈచట్టం రైతులందరికీ చాలా మేలు కలిగిస్తుందని సులువుగా అర్థమవుతుందని భూమి యొక్క వివరాలను దరఖాస్తు రూపంలో గ్రామ రెవిన్యూ శాఖ అధికారులకు అందజేసి మీయొక్క భూమి వివరాలను నమోదు చేసుకోగలరని, భూభారతి చట్టం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు హాజరు కాలేని రైతులు నేరుగా తాసిల్దార్ గారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎం ర్ ఓ శిరీష, ఎం పీ డి ఓ జమల రెడ్డి , దుగ్గంపూడి కృష్ణారెడ్డి ,మండల నాయకులు, గ్రామస్తులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మండల కమిటి ఎన్నిక!



వేంసూరు,జూన్13,నేటి ప్రజావాణి న్యూస్:శుక్రవారం ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల తెలుగుదేశం పార్టీ ఆఫీసులో తెలంగాణ తెలుగుదేశం వేంసూరు మండల కమిటీ ఎన్నిక జరిగింది.సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ కేతినేని నరేష్ పిలుపు మేరకు సీనియర్ నాయకులు పోట్రు రామారావు ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షులుగా భీమిరెడ్డి మురళీధర్ రెడ్డి ,ఉపాధ్యక్షుడిగా బింగి రవి, ప్రధాన కార్యదర్శిగా మో రంపూడి చంద్రశేఖరరావు ని ప్రకటించడం జరిగి%శీ%ది.ఈ కార్యక్రమంలో:కల్లూరు మండల ఎస్సీ సెల్ నేత విజయదాస్,నాగేశ్వరరావు, ఇమ్మడి మల్లేశ్వరరావు,కృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మండల అధ్యక్షునిగా భీమిరెడ్డి ఎన్నిక!

వేంసూరు,జూన్13,నేటి ప్రజావాణి న్యూస్:శుక్రవారం ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల తెలుగుదేశం పార్టీ ఆఫీసులో తెలంగాణ తెలుగుదేశం వేంసూరు మండల కమిటీ ఎన్నిక జరిగింది.సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ కేతినేని నరేష్ పిలుపు మేరకు సీనియర్ నాయకులు పోట్రు రామారావు ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షులుగా భీమిరెడ్డి మురళీధర్ రెడ్డి ,ఉపాధ్యక్షుడిగా బింగి రవి, ప్రధాన కార్యదర్శిగా మో రంపూడి చంద్రశేఖరరావు ని ప్రకటించడం జరిగి%శీ%ది.ఈ కార్యక్రమంలో:కల్లూరు మండల ఎస్సీ సెల్ నేత విజయదాస్,నాగేశ్వరరావు, ఇమ్మడి మల్లేశ్వరరావు,కృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు





బూర్గంపహాడ్ జూన్ 13, నేటి ప్రజావాణి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం పినపాకపట్టి నగర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల నందు స్కూల్ యూనిఫామ్ లు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందజేసిన ఎమ్మెల్యే పాయం అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం బడులు ప్రారంభించిన రెండు నెలలు అయిన పాఠ్య పుస్తకాలు అందించడంలో విఫలం అయిందని కానీ రేవంత్ రెడ్డి గారు బడులు ప్రారంభం అయిన రోజునే పుస్తకాలు, యూనిఫామ్ లు అందజేశారని విద్య కి కాంగ్రెస్ ప్రభుత్వం చాలా ప్రాధాన్యమిస్తూ జాగ్రత్తలు తీసుకుంటుందని విద్యార్థులు క్రమశిక్షణ తో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్వో శిరీష, ఎంపీడీవో జమలారెడ్డి, ఉపాధ్యాయులు, మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి , మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోడు పట్టాల కోసం పోరుకు సై!

## - కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి:జాజిరి శ్రీనివాస్!



పెనుబల్లి, జూన్ 13,నేటి ప్రజావాణి న్యూస్:పోడు భూముల హక్కు పత్రం పొందిన భూమిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు వర్తింపజేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెనుబల్లి మండలం బ్రహ్మాలకుంట గ్రామంలో పోడు సాగుదారుల రైతుల సమావేశం రాజినేని మంగమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగులో ఉన్న పోడు భూముల రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు, పోడు రైతుల మీద, ఉద్యమకారుల మీద ఉన్న కేసులను వెంటనే రద్దు చేయాలన్నారు, గిరిజనులు, ఇతర పేదలు భూమిపై పొజిషన్లో ఉన్న రైతుల జోలికి పోవడానికి వీలులేదని ప్రభుత్వం అటవీ శాఖకు ఆదేశాలు జారీ చేయాలన్నారు, భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ ప్రభుత్వ భూములు పంచాలన్నారు, కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనాలను పెంచాలని, గ్రామీణ ఉపాధి హామీ పనికి నిధులు పెంచాలని, ఆహార భద్రత చట్టం అమలు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు మరియు స్వతంత్ర సెక్టోరల్ ఫెడరేషన్ల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపులో 2025 జులై 9న జరిగే గ్రామీణ హర్తాల్లో పాల్గొని, బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు తమ గొంతు వినిపించాలని వ్యవసాయ కార్మికులను కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గాయం తిరుపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు రాజునేని మంగమ్మ, బేతి రామకృష్ణ, బోడ రామ్లీ, నల్ల బోతుల కృష్ణ, కోట సీత, గణపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై ఇజ్రాయెల్ మెరుపు దాడులు.. టెహ్రాన్‌లో భారీ పేలుళ్లు.. తీవ్ర ఉద్రిక్తత!

దాడుల వివరాలు.. ఇజ్రాయెల్ వాదనఇజ్రాయెల్ సైనిక వర్గాలు వెల్లడించిన సమాచారం ప్రకారం, డజన్ల కొద్దీ యుద్ధ విమానాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించిన కీలక కేంద్రాలు, సైనిక కమాండ్ నిర్మాణాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిపినట్లు తెలుస్తోంది. ఇరాన్ దాదాపు 15 అణు వార్‌హెడ్‌లకు సరిపడా శుద్ధి చేసిన యురేనియం నిల్వ చేసిందని, ప్రయోగించగల అణ్వాయుధాన్ని తయారు చేయడానికి కేవలం కొన్ని నెలల దూరంలో ఉందని ఇజ్రాయెల్ అధికారులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇరాన్ అణ్వాయుధ సామర్థ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ దాడులు చేపట్టినట్లు ఇజ్రాయెల్ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఇది తమ ఆత్మరక్షణ కోసం తీసుకున్న చర్య అని పేర్కొంది.ఇజ్రాయెల్‌లో అత్యవసర పరిస్థితిఈ దాడుల అనంతరం ఇరాన్ నుంచి ప్రతీకార దాడులు జరగవచ్చన్న ఆందోళనతో ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ దేశవ్యాప్తంగా ప్రత్యేక అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. బాలిస్టిక్ క్షిపణులతో ఇరాన్ దాడులకు పాల్పడవచ్చని ఇజ్రాయెల్ అంచనా వేస్తోంది. దేశవ్యాప్తంగా హెచ్చరిక సైరన్‌లు మోగించడంతో పాటు ప్రజలను అప్రమత్తం చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.టెహ్రాన్ నగరం దాని పరిసర ప్రాంతాల్లో భారీ పేలుళ్లు, క్షిపణి దాడులు జరిగినట్లు ధ్రువీకరించబడింది. పలు ప్రాంతాల నుంచి దట్టమైన పొగలు వెలువడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే, ఈ దాడుల్లో జరిగిన ప్రాణనష్టం, ఆస్తి నష్టం పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. ఇరాన్ సైనిక కమాండ్‌లోని ఉన్నతాధికారులు, సీనియర్ అణు శాస్త్రవేత్తలు కొందరు ఈ దాడుల్లో మరణించి ఉండవచ్చని కొన్ని నివేదికలు పేర్కొంటున్నాయి.అమెరికా కీలక ప్రకటనఈ దాడులతో తమకు ఎలాంటి సంబంధం లేదని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇరు దేశాలను సంయమనం

# విజయ్ భాయ్ ఇక లేరంటే నమ్మలేకపోతున్నాను: ప్రధాని మోదీ

ఆయనతో నాకు సంవత్సరాల తరబడి అనుబంధం ఉంది. ఎన్నో క్లిష్ట సమయాల్లో మేమిద్దరం భుజం భుజం కలిపి పనిచేశాం" అని ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. రూపానీ అత్యంత నిరాడంబరమైన, సౌమ్య స్వభావం కలిగిన వారని, కష్టపడి పనిచేసే తత్వం, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండేవారని ప్రధాని కొనియాడారు. పార్టీ సంస్థాగత బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూనే ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని గుర్తు చేసుకున్నారు.రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసినా, రాజ్యసభ సభ్యుడిగా, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా, కేబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించినా, ప్రతి పాత్రలోనూ విజయ్ రూపానీ తనదైన ప్రత్యేక ముద్ర వేశారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "విజయ్‌భాయ్ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనతో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది. గుజరాత్ అభివృద్ధి ప్రస్థానాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన ఎన్నో చర్యలు తీసుకున్నారు, అందులో 'ఈజ్ ఆఫ్ లివింగ్' (జీవన సౌలభ్యం) ఒకటి. ఆయనతో జరిగిన సమావేశాలు, చర్చలు ఎప్పటికీ గుర్తుంటాయి" అని ప్రధాని మోదీ తెలిపారు.జవియ్ రూపానీ గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే విమానం కుప్పకూలింది. ఈ విమానంలో ఇద్దరు పైలట్లు, 10 మంది సిబ్బందితో పాటు 230 మంది ప్రయాణికులు, మొత్తం 242 మంది ఉన్నారు. ఈ ప్రమాదంలో భారత సంతతికి చెందిన బ్రిటిష్ ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ రమేశ్ ఒక్కరే ప్రాణాలతో బయటపడ్డారు. ప్రధాని మోదీ అహ్మదాబాద్‌లోని సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విశ్వాస్ కుమార్‌ను కూడా పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

# కేటీఆర్‌కు నోటీసులు, అందాల పోటీలపై స్పందించిన హరీశ్ రావు

ఫార్ములా–ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేయడంపై ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, కేటీఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసులే ఇందుకు నిదర్శనమని శుక్రవారం సామాజిక మాధ్యమం వేదికగా హరీశ్ రావు విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు గురించి కేటీఆర్ నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని, ఆయన నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి ఈ నోటీసులు పంపించారని హరీశ్ రావు ఆరోపించారు."రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బీఆర్ఎస్‌ను బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదు. రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయి" అని తన పోస్టులో పేర్కొన్నారు.ఫార్ములా–ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ఠ పెరిగిందని, పెట్టుబడులు కూడా వచ్చాయని హరీశ్ రావు గుర్తుచేశారు. ఇది రేవంత్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని ఆయన విమర్శించారు. "2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయాడు. అలాంటిది కేటీఆర్ కృషి చేసి ఫార్ములా వన్ వంటి ప్రతిష్ఠాత్మక రేస్‌ను భారతదేశానికి, అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాల మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబాద్‌లో నిర్వహించి పెట్టుబడులను ఆకర్షించారు. అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చాయి" అని హరీశ్ రావు వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటగలిపిందని హరీశ్ రావు విమర్శించారు. "అందాల పోటీతో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కేటీఆర్‌కి ఏసీబీ నోటీసులు ఇచ్చారని స్పష్టమవుతున్నది. రేవంత్ రెడ్డీ.. నువ్వు ఎన్ని రకాలుగా వేధించినా నీ వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బీఆర్ఎస్ పార్టీ ఆపదు" అని హెచ్చరించారు.

# తల్లికి వందనం: తల్లుల ఖాతాల్లోకి నగదు, రాష్ట్రవ్యాప్తంగా ఆనందోత్సాహాలు

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తల్లికి వందనం' పథకం కింద అర్హులైన తల్లుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, సూపర్ సిక్స్‌లో భాగంగా ఈ పథకాన్ని అమలు చేస్తుండటంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పిల్లల తల్లులు తమ ఆనందాన్ని వివిధ రూపాల్లో వ్యక్తం చేస్తున్నారు.ఈ పథకం కింద, కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమంది పిల్లలకు ఒక్కొక్కరికీ రూ. 13,000 చొప్పున తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తోంది. కర్నూలు, నెల్లూరు, తూర్పు గోదావరి జిల్లాలతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఇప్పటికే చాలా మంది తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. దీంతో వారు ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తూ, పూలమాలలు వేస్తూ తమ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారుకర్నూలు జిల్లాలో కొందరు తల్లులు మాట్లాడుతూ, తమకు ముగ్గురు పిల్లలున్నా ముగ్గురికీ డబ్బులు పడ్డాయని, ఇది తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక తమకు మేలు జరుగుతోందని కొందరు అభిప్రాయపడ్డారు. నెల్లూరు జిల్లాలోనూ ఇదే తరహా వాతావరణం కనిపించింది. "నాకు ఇద్దరు బిడ్డలు, 26 వేలు పడ్డాయి. ఈ డబ్బుతో పిల్లల పుస్తకాలు, బట్టలు కొంటాం" అని ఓ తల్లి సంతోషంగా చెప్పారు.తూర్పు గోదావరి జిల్లాలోనూ తల్లులు ఆనందం వ్యక్తం చేశారు. స్కూళ్లు తెరిచే సమయానికి ప్రభుత్వం డబ్బులు వేయడం ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఫీజులు, యూనిఫారాలు, పుస్తకాలకు ఈ డబ్బు అక్కరకు వస్తుందని వారు తెలిపారు. కొందరు తల్లులు తమకు ఇద్దరు పిల్లలుంటే ఇద్దరికీ కలిపి రూ. 26,000 అందాయని, బ్యాంకుకు వెళ్లి డబ్బులు కూడా తీసుకున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, స్థానిక ప్రజాప్రతినిధులకు వారు ధన్యవాదాలు తెలిపారు.మొత్తం మీద, 'తల్లికి వందనం' పథకం ద్వారా లబ్ధి పొందుతున్న కుటుంబాలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాయి. పిల్లల చదువులకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న ఈ పథకంపై ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోంది.

# తెలంగాణ అంతటా విస్తరించిన నైరుతి రుతుపవనాలు

తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా విస్తరించడంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. రానున్న ఐదు రోజుల పాటు తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ విభాగం శుక్రవారం వెల్లడించింది.వాతావరణ శాఖ అధికారుల వివరాల ప్రకారం, రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో రాష్ట్రంలోని దక్షిణ, పశ్చిమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. ఈరోజు ఉమ్మడి మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండ జిల్లాలతో పాటు వికారాబాద్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.మరోవైపు, రుతుపవనాల ప్రభావంతో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం వర్షం కురిసింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్‌బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, లక్డీకపూల్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో రోడ్లు నీటితో నిండిపోయాయి. దీంతో పలుచోట్ల ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# ఏఐజీ ఆసుపత్రిలో కేసీఆర్‌కు వైద్య పరీక్షలు

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఏఐజీ) ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సాధారణ ఆరోగ్య తనిఖీల్లో భాగంగా ఆయన ఆసుపత్రికి వెళ్లారు.ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, ఏఐజీ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో కేసీఆర్‌కు కొన్ని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల కోసం ఆయన మధ్యాహ్నం ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రం నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధించిన ఒక పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది.తొమ్మిదేళ్ల క్రితం గోపన్‌పల్లిలోని వివాదాస్పద భూమిలో ఉన్న సొసైటీ గదిని జేసీబీతో కూల్చివేశారని, కులం పేరుతో దూషించారని రేవంత్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మణ్‌పై పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు.దీనిపై అప్పట్లో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై పెద్దిరాజుకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది

# ఫార్ములా-ఈ రేసు కేసు: కేటీఆర్‌కు మళ్లీ ఏసీబీ నోటీసులు

గతంలో మే నెల 28న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. అయితే, ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉండటంతో విచారణకు హాజరుకాలేకపోయారు. తన విదేశీ పర్యటన ముగిసిన అనంతరం విచారణకు అందుబాటులో ఉంటానని ఆయన ఏసీబీకి సమాచారం అందించారు. అంగీకరించిన ఏసీబీ, తాజాగా మరోమారు నోటీసులు జారీ చేసి విచారణకు హాజరుకావాలని ఆదేశించింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా ఫార్ములా ఈ రేసును నిర్వహించారు. ఈ రేసు నిర్వహణలో సుమారు రూ.55 కోట్ల నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపణలు రావడంతో ఏసీబీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా, అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్‌ను ఏ2గా, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఏ3గా పేర్కొంటూ ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.ఈ కేసుకు సంబంధించి ఈ ఏడాది జనవరిలో కేటీఆర్‌తో పాటు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ అధికారులు వేర్వేరు తేదీల్లో విచారించి కొంత సమాచారాన్ని సేకరించారు. ఆ సమయంలోనే మరోసారి విచారణకు పిలిచే అవకాశం ఉందని వారికి చెప్పారు. వీరితో పాటు గ్రీన్‌కో ఏస్ నెక్స్ట్‌జెన్ ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్‌ను కూడా ఏసీబీ ప్రశ్నించింది. జనవరి విచారణ తర్వాత దాదాపు మూడు నెలల విరామం అనంతరం, ఇప్పుడు కేటీఆర్‌ను రెండోసారి విచారించాలని ఏసీబీ నిర్ణయించింది. ఇందులో భాగంగానే తాజాగా నోటీసులు జారీ చేసి, సోమవారం విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది.